రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీల్లో ద్వితీయ స్థానం

మంచిర్యాల క్రైం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీల్లో మంచిర్యాల ప్రభుత్వ కళాశాలకు ద్వితీయ స్థానం దక్కింది. రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన జిజ్ఞాస స్టడీ ప్రాజెక్టుకు డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. స్టడీ ప్రాజెక్టుకు పర్యవేక్షకులుగా విభాగాధిపతి మహ్మద్ గులాంరసూద్, పరిశోధక విద్యార్థులు సాహితి, హర్షవర్థిని, సంధ్య పరిశోధనలు పూర్తి చేసి ఉత్తమ పరిశోధకులుగా ఎంపికయ్యారు. ద్వితీయ బహుమతి, నగదు పారితోషికాన్ని అందుకున్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ నరేందర్‌రెడ్డి, అధ్యాపకులు హరీష్ కుమార్, డా.గట్టయ్య, గోపాలకృష్ణ, కుమారస్వామి, రాజయ్య, మహేష్‌కుమార్ పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి జాతరకు సర్వం సిద్ధం

సంకటాల శ్రీనివాస్ ఈవో గూడెం ఆలయం



ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

ఆంధ్రజ్యోతి: సత్యదేవుడిని ఆలయంలో కార్తీక పౌర్ణమి జాతరకు ఏర్పాట్లు ఎలా ఉన్నాయి ?

ఈవో: భక్తుల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నాం. అన్ని రకాల మౌలిక వసతులు కల్పించాం. ఆలయ పరిసర ప్రాంతాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసాము.

ఆంధ్రజ్యోతి: పౌర్ణమి జాతరకు లడ్డూ ప్రసాదాలు సిద్ధం చేశారా. ?

ఈవో: జాతరకు వచ్చే భక్తుల ను దృష్టిలో పెట్టుకుని 30 వేలపైగా లడ్డూ, 30వేల పులీహోర ప్యాకెట్లు సిద్ధం చేస్తున్నాం. భక్తులకు అనుగుణంగా పులిహోర, లడ్డూ తయారు చేస్తున్నాం. దేవాలయానికి వచ్చే ప్రతీ భక్తుడికి ఉచిత అన్నదానం కూడా ఏర్పాటు చేస్తున్నాం. లడ్డూకు రూ. 20, పులిహోరకు రూ. 15 నిర్ణయించాము.

ఆంధ్రజ్యోతి: ఎంత మంది భక్తులు వస్తారని అంచ నా వేస్తున్నారు.?

ఈవో: సుమారుగా లక్ష వరకు భక్తులు వస్తారని అంచనా వేసుకుంటున్నాం. అందుకు తగిన ఏర్పాట్లను కూడా పూర్తి చేశాం, ఘాట్‌రోడ్డు నుంచి స్వామి దర్శనం, క్యూలైన్లు, తాగునీటి వసతులు కల్పిస్తున్నాం. గుట్టపైకి ఎక్కడానికి ఒక దారి, దిగడానికి మరో దారి కూడా ఏర్పాటు చేయడం కాకుండా క్యూలైన్ల కోసం బారికేడ్లు, భక్తులు సేదదీరేందుకు శామియనాలు, తాగునీటి వసతి ఏర్పాటు చేశాం.

ఆంధ్రజ్యోతి: కార్తీక మాసంలో భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు, వ్రతాలు చేసుకునేందుకు మండపాలు ఎన్ని ఏర్పాటు చేశారు. ?

ఈవో : గుట్ట కింద, పైన ప్రధానలయం పక్కన ప్రత్యేక వ్రత మండపాలను ఏర్పాటు చేసాము. అందుకు అనుగుణంగా ఆలయ సిబ్బంది, 100 మంది సేవా సమితితో పాటు మరో 200 మంది పోలీసు సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నాం. ప్రధానాలయం పక్కన ప్రత్యేక వ్రత మండపంలో వ్రతాలు ఆచరించే వారు రూ. 1500, కింద వ్రతాలు ఆచరించే వారు రూ. 600 చెల్లిస్తే పూజ సామగ్రిని అందజేస్తాం. కేవలం భక్తులు పూలు పండ్లు, మంగళహారతి, ఇతర ఆలకరణ వస్తువులు వెంట తెచ్చుకోవాలన్నారు.

-దండేపల్లి, ఆంధ్రజ్యోతి

ధాన్యం కొనుగోళ్ల పేరుతో
కోట్లు స్వాహా..





- డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రంలో అవినీతి బాగోతం
- ఆగ్రో ఇండస్ట్రీస్ యజమాని నిర్వాకం
- వ్యవసాయ శాఖ అధికారులూ సూత్రధారులే
- పోలీసులకు అధికారుల ఫిర్యాదుతో వెలుగులోకి

మంచిర్యాల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): వరి ధాన్యం కొనుగోలు చేయకపోయినా....తన పేరిట ఉన్న డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రం ద్వారా ధాన్యం కొనుగోలు చేసినట్లు తప్పుడు లెక్కలు సృష్టించి పౌర సరఫరాల శాఖ ద్వారా రూ. 1.39 కోట్లు స్వాహా చేసిన మోసగాడి ఉదంతం అధికారులు పోలీసు స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదుతో వెలుగు చూసింది. ఈ అవినీతి, అక్రమాలకు వ్యవసాయ శాఖ అధికారులు కూడా వత్తాసు పలికారు. జిల్లాలో సంచలనం సృష్టించిన సంఘటన పూర్వ పరాలు ఇలా ఉన్నాయి..

జైపూర్ మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన తాటిపెల్లి శ్రీనివాస్ అలియాస్ డీలర్ శీను పేరిట స్థానికంగా ధాన్యం కొనుగోలు చేసేందుకు డీసీఎంఎస్ సెంటరు ఉంది. దాంతో పాటు మండలంలోని రామారావుపేటలో సుముఖ ఆగ్రో ఇండస్ట్రీస్ పేరిట ఓ బడా రైస్ మిల్లు కూడా నడుపుతున్నా డు. తాను నిర్వహిస్తున్న డీసీఎంఎస్ సెంటర్, రైస్ మిల్లు కేంద్రంగా భారీ మోసానికి తెరలేపాడు.

అవినీతి జరిగిందిలా..

2024-25 రబీ సీజన్‌కు సంబంధించి తాటిపెల్లి శ్రీనివాస్ నర్సింగాపూర్ గ్రామంలో గల తన డీసీఎంఎస్ సెంటరు ద్వారా జిల్లాలో 740 ఎకరాల్లో సాగైన రూ. 1.39 కోట్ల విలువగల 6,322 క్వింటాళ్ల ధాన్యాన్ని ఎనిమిది మంది రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసినట్లు ఆన్‌లైన్ ప్యాడీ ప్రొక్యూర్ మెంట్ మేనేజ్ మెంట్ సిస్టంలో తప్పుడు సమాచారం నమోదు చేశాడు. దీంతోపాటు ఆ ధాన్యాన్ని రామారావుపేటలో ఉన్న రైస్ మిల్లుకు తరలించేందుకు రవాణా ఖర్చుల కింద మరో రూ. 1.90 లక్షల ట్రక్ చిట్టీలు సృష్టించి అప్‌లోడ్ చేశాడు.

ఆ వివరాల ప్రకారం సదరు ఎనిమిది మంది రైతుల పేరిట పౌర సరఫరాల శాఖ రూ. 1.39 కోట్లను బ్యాంకు అకౌంట్లలో జమ చేసింది. రబీ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా కొనుగోలు చేసిన ధాన్యానికి, సొమ్ము చెల్లింపులకు పొంతన లేకపోవడంతో విజిలెన్స్ అధికారులు రంగ ప్రవేశం చేయడంతో అసలు విషయం బయట పడింది. దీంతో ఆ శాఖ మంచిర్యాల మేనేజర్ శ్రీకళ జరిగిన మోసం పట్ల జిల్లాలోని జైపూర్ పోలీస్ స్టేషన్‌లో గత నెల 30 ఫిర్యాదు చేయడంతో అవినీతి బాగోతం వెలుగు చూసింది.

అధికారుల వత్తాసు...

పౌర సరఫరాల శాఖ నుంచి అక్రమంగా డబ్బు కొట్టేయాలని పన్నాగం పన్నిన తాటిపెల్లి శ్రీనివాస్, తన ప్రణాళిక అమలు చేయడానికి వ్యవసాయ శాఖ అధికారులను మచ్చిక చేసుకున్నాడు. ఇందులో భాగంగా అతడు కొనుగోలు చేసిన 6,322 క్వింటాళ్ల ధాన్యాన్ని ఎనిమిది మంది రైతులు సాగు చేసినట్లు జైపూర్ మండల వ్యవసాయాధికారి మార్క్ గడ్సన్, విస్తరణాధికారి చందన ధ్రువీకరించారు. అధికారుల నివేదిక ఆధారంగానే ధాన్యాన్ని రైతులు పండించినట్లు, దాన్ని తాను కొనుగోలు చేసినట్లు నిరూపించగలిగిన తాటిపెల్లి శ్రీనివాస్ ధాన్యం విలువకు సరిపడా నగదును స్వాహా చేశాడు. ఈ తతంగం నడిపించడానికి తాటిపెల్లి శ్రీనివాస్ తన భార్య శోభారాణి, కొడుకు సాయి కుమార్, కోడలు కావ్యతోపాటు దగ్గరి బంధువులు అక్కెనపల్లి స్వాతి, శ్రీశరం గుణశేఖర్, రాచార్య సునీల్ కుమార్, వెలగడుల కరుణాకర్, మాను సాయినాథ్ లను పావులుగా వాడుకున్నాడు. వారే రైతులన్నట్లు నమ్మించి మోసానికి పాల్పడగా, వారందరిపై జైపూర్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది.

శ్రీనివాస్ లీలలెన్నో..

తాటిపెల్లి శ్రీనివాస్ ప్రదర్శిస్తున్న లీలలు అన్నీ.. ఇన్నీ కావు. రేషన్ షాపు డీలర్ షిప్ మొదలుకొని...

(తరువాయి 7లో)

గోదావరి పల్లె బ్రిడ్జిని వెంటనే నిర్మించాలి

జైపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పౌనూరు గ్రామ పంచాయతీ పరిధిలోని గోదావరి పల్లె బ్రిడ్జిని వెంటనే నిర్మించాలని పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు సికిందర్ పేర్కొన్నారు. సోమవారం గోదావరిపల్లె ఎస్టీ కాలనీని ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గోదావరిపల్లె నుంచి వచ్చే మార్గంలో చెరువు మత్తడి ఉండడం వల్ల వర్షాల ప్రభావంతో ప్రతి సంవత్సరం మత్తడి నుంచి వరద నీరు ఎక్కువగా రావడంతో విద్యార్థులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలన్నారు. దీనిపై మంత్రి వివేక్ వెంకటస్వామి స్పందించి బ్రిడ్జిని నిర్మించాలని కోరారు.

పెండింగ్ బిల్లులను చెల్లించాలి

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్‌లో ఉన్న బిల్లలను వెంటనే వెంటనే చెల్లించాలని బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు రామారావు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందించారు. ఆయన మాట్లాడుతూ ఆర్ అండ్‌బీ, పీఆర్‌డబ్ల్యూఎస్, మున్సిపల్ తదితర శాఖ ల్లో అభివృద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2 వేల కోట్ల బిల్లులు పెండింగ్ లో ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే బిల్లులను మంజూరు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం అందించాలి



శివ్వారం రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో శ్రీనివాసరావు

జైపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శివ్వారం గోదారిపై నిర్మిస్తున్న నూతన బ్రిడ్జి కారణంగా భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ ధర ప్రకారం నష్టపరిహారం అందించాలని సోమవారం మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాసరావుకు బాధిత రైతులు వినతి పత్రం అందించారు. రైతులు మాట్లాడుతూ ఎన్నో తరాలుగా తమ జీవనాధారమైన భూముల్లో పంటలను సాగు చేస్తూ జీవిస్తున్నామని, ఇప్పుడు బ్రిడ్జి నిర్మాణం వల్ల తమభూములు పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ విలువ ప్రకారం నష్టపరిహారం అందించకపోతే తమ కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేశారు. అంతకు ముందు సర్వే పనులకు వచ్చిన అధికారులను రైతులు అడ్డుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఆర్డీవో శ్రీనివాస్‌రావు రైతులతో మాట్లాడి న్యాయమైన డిమాండ్లను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో శాంతించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ ఈ అంశాన్ని కలెక్టర్, ఉన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుగణేష్, రైతులు పాల్గొన్నారు.

పెండింగ్ నిధులను వెంటనే అందించాలి



కళాశాల బంద్‌లో పాల్గొన్న యాజమాన్యం

మంచిర్యాల క్రైం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): నాలుగేళ్లుగా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే అందించాలని ఉన్నత విద్యాసంస్థల సమాఖ్య అధ్యక్షుడు ఉపేందర్‌రెడ్డి, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా యాజమాన్య సంఘం అధ్యక్షుడు రమణ, కరస్పాండెంట్ చంద్రమోహన్ గౌడ్‌లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ఫీజు రీయింబర్స్ మెంట్ అందజేయకపోవడంతో యాజమాన్యాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బకాయిలు చెల్లించేంత వరకు బంద్‌ను పాటిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ మల్లేష్, నర్సయ్య, భూమేష్ పాల్గొన్నారు.

నేడు ఉచిత చేప పిల్లల పంపిణీ

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు3 (ఆంధ్రజ్యోతి): లక్షెట్టిపేట మండలం గుళ్లకోటలోని శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో మంగళవారం కలెక్టర్ ఆధ్వర్యంలో ఉచిత చేపపిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 223.93 లక్షల చేప పిల్లలను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మంచిర్యాల నియోజక వర్గంలో 51.58 లక్షల ఉచిత చేప పిల్లలు పంపిణీ చేస్తామన్నారు.

ఉపాధిలో అవకతవకలకు చెక్..
కూలీల వివరాలు
ఈ-కేవైసీ ద్వారా నమోదు...
చివరి దశకు ప్రక్రియ
7
వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి

రహదారి భద్రత మనందరిది..

- డీసీపీ భాస్కర్
- ముల్కల్లలో రహదారి భద్రతా అవగాహన సదస్సు



సదస్సులో మాట్లాడుతున్న డీసీపీ భాస్కర్

హాజీపూర్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): రహదారి భద్రత మనందరి బాధ్యత అని, ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని డీసీపీ ఎగ్గడి భాస్కర్ అన్నారు. సోమవారం హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ముల్కల్ల గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో గ్రామ రహదారి భద్రతా కమిటీని ఏర్పాటు చేసి, రహదారి భద్రతా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సులో పోలీస్ కళా బృందం రోడ్డు భద్రతా నియమాలను పాటల రూపంలో ప్రదర్శించి ప్రజల్లో చైతన్యం నింపారు.

ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు నియమాలు పాటిస్తేనే సురక్షితంగా ఇళ్లకు చేరు కోవచ్చని అన్నారు. హాజీపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత మూడు సంవత్సరాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాల తీవ్రత, కారణాలను వివరించిన ఆయన, ముల్కల్ల గ్రామ పరిధిలోని జాతీయ రహదారిపై ఈ ఏడాది ఐదుగురు ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. మంచిర్యాల నుంచి లక్షెట్టిపేట, గూడెం జంక్షన్ వరకు తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని పేర్కొ న్నారు. ప్రమాదాలను తగ్గించాలనే ఉద్దేశంతో ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని చేపట్టినట్టు వివరించారు. ట్రాక్టర్ డ్రైవర్లు మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం, రోడ్లపై పశువులను వదిలివేయడం వంటి చర్యల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని హెచ్చరించారు. రహదారులపై పశువులను వదిలితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

18 ఏళ్లలోపు వారికి వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. మద్యం సేవించి వేగంగా వాహనాలు నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఏసీపీ ఆర్. ప్రకాష్, మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ చాడ రంజిత్, మంచిర్యాల రూరల్ సీఐ ఆకుల అశోక్, హాజీపూర్ తహసీల్దార్ శ్రీని వాస్ రావు దేశ్‌పాండే, ఎంపీడీవో సాయి వెంకట్ రెడ్డి, స్థానిక ఎస్ఐ వై. స్వరూప్ రాజ్, రెవెన్యూ అధికారులు, పోలీస్ సిబ్బంది, రహదారి భద్రతా కమిటీ సభ్యులు, గ్రామ యువత, పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్ర పర్యటనతో విషయ పరిజ్ఞానం

దండేపల్లి నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): క్షేత్ర పర్యటనతో విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం పెరుగుతుందని ఎంపీపీఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బుచ్చన్న అన్నారు. గుడిరేవు ప్ర భుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులను ముక్కోటి దేవతల ఆశీస్సులకు సమానం అనే నూతన ఆలోచనకు స్పందించి దండేపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎలుగూరి వేణు, నిర్మల్ చెందిన తెలుగు ఉపాధ్యాయుడు అంజయ్య విరాళాల సహకారంతో విద్యార్థులను విజ్ఞాన విహార యాత్రకు తీసుకెళ్లారు. శ్రీకాళేశ్వర ముక్తీశ్వరస్వామి, జ్ఞాన సరస్వతీదేవి దేవాలయంతో పాటు బొగ్గు నిక్షేపాలు, విద్యుత్ ఉత్పత్తి కేంద్రా లకు తీసుకెళ్లారు. ఈ సందర్శనతో విద్యార్థుల్లో మనో విజ్ఞానం, వికాసం, వినోదంతో సృజనాత్మక శక్తి ఏర్పడుతుందన్నారు.

బెల్లంపల్లి నియోజకవర్గంలో రాచరిక పాలన

బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగనూరి వెంకటేశ్వర్ గౌడ్



సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వర్‌గౌడ్

భీమిని, నవంబరు 3(ఆంధ్రజ్యోతి) : బెల్లంపల్లి నియోజకవర్గంలో రాచరిక పాలన నడుస్తుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నగనూరి వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ శని, ఆదివారాలు విహారయాత్రకు వచ్చినట్లుగా వచ్చి వెళుతున్నట్లు ఉన్నది తప్ప నియోజకవర్గంలో ఏసమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఆదేవిధంగా ఇటీవల వేమనపల్లి మండలంలో కాంగ్రెస్ నాయకుల వేధింపులకు బీజేపీ మండల అధ్యక్షుడు ఏట మధూకర్ ఆత్మహత్య చేసుకుంటే కనీసం పట్టించుకోకుండా అధికార బలంతో నిందితులను కాపాడుతున్నారని, నియోజకవర్గంలో ప్రజాస్వామ్యం అనేది లేకుండా రాజరిక పాలన కొనసాగిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే వినోద్ ఏట మధూకర్ మరణించిన సందర్భంలో సంతాప సందేశం విడుదల చేయడంలో చూపిన శ్రద్ధ నిందితులకు శిక్ష పడటంలో చూపిస్తే బాగుండేదన్నారు. అనంతరం అంతకు ముందు భీమిని మండల ఉపాధ్యక్షుడు బత్తిని రమేష్ గౌడ్ తండ్రి ఇటీవల మరణించడంలో వారి ఇంటికి వెళ్లి కుటుంబాన్ని కలిసి పరామర్శించి కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొంక సత్యనారాయణ, జిల్లా కార్యదర్శులు వైద్య శ్రీధర్, రాచర్ల సంతోష్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి ఇప్పకాయల వెంకటేష్, పోతురాజుల శంకర్, మండల ఉపాధ్యక్షుడు ముత్యం పురుషోత్తం గౌడ్,

నిబంధనలకు లోబడి కొనుగోళ్లు చేయాలి

కలెక్టర్ కుమార్ దీపక్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

తాండూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి వరిధాన్యం, పత్తి కొనుగోలు చేస్తుందని, అధికారులు రైతులకు లబ్ధి చేకూరేలా నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం తాండూర్ మండల కేంద్రంలోని మహేశ్వరి కాటన్స్ జిన్నింగు మిల్లులో సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 3 జిన్నింగు మిల్లుల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతులు కపాస్ కిసాన్ యాప్‌లో వివరాలను నమోదు చేసుకుని పత్తి విక్రయానికి స్లాట్ బుక్ చేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. నిబంధనల ప్రకారం పత్తిలో తేమ శాతం, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుని రైతుల వద్ద నుంచి పత్తి కొనాలన్నారు. ఆధార్ నెంబర్‌కు అనుసంధానం చేసిన బ్యాంకు ఖాతాలో మాత్రమే చెల్లింపులు జరుగుతాయని, ఆధార్ కార్డులో ఫొటో కలిగి ఉన్న రైతు మాత్రమే తక్పట్టిలో ఫొటో దిగాల్సి ఉంటుందన్నారు. క్రాప్ బుకింగ్‌లో నమోదు చేసిన రైతుల నుంచి కొనుగోలు చేస్తామని, మండల వ్యవసాయాధికారి, వ్యవసాయ విస్తరణ అధికారుల సమన్వయంతో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దళారులు కొనుగోలు చేసిన పత్తిని కొనుగోలు కేంద్రాల్లోకి అనుమతించకూడదని తెలిపారు. జిల్లా వ్యవసాయాధికారి సురేఖ, మార్కెటింగ్ అధికారి షాహబొద్దీన్, తహసీల్దార్ జ్యోత్స్న, ఎస్ఐ కిరణ్‌కుమార్, రైతులు పాల్గొన్నారు

భక్తులతో పోటెత్తిన గూడెం ఆలయం

వైభవంగా ప్రారంభమైన కార్తీక జాతర ఉత్సవాలు



గూడెం గోదావరి నది వద్ద కార్తీక స్నానాలు చేస్తున్న భక్తులు

దండేపల్లి నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): దండేపల్లి మండలం గూడెం శ్రీసత్యనారాయణ స్వామి దేవాలయంలో సోమవారం కార్తీక పౌర్ణమి జాతర ఉత్సావాల్లో భాగంగా ప్రత్యేక పూజలను ఆలయ ముఖ్య అర్చకులు గోవర్ధన రఘస్వామి సమక్ష్యంలో నిర్వహించారు. ఉదయం నుంచే గూడెంకు తరలివచ్చిన భక్తులు గోదావరి స్నానం ఆచరించారు. గోదావరి నదిలో కార్తీక దీపాలు వెలిగించారు. అనంతరం ఆలయానికి చేరుకొని భక్తులు కుటుంబసమేతంగా కార్తీక ప్రత్యేక పూజలు చేశారు.

భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

ఈనెల 5న జరిగే కార్తీక పౌర్ణమి జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేయాలని మంచిర్యాల డీసీపీ భాస్కర్ సూచించారు. సోమవారం గూడెం ఆలయం పరిసర ప్రాంతాల్లో ఘాట్ రోడ్డు, కార్తీక మాస ఉత్సావాల ఏర్పాటు తీరును మంచిర్యాల ఏసిపి ప్రకాష్, లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్సైలు తాహసీనోద్దీన్, గోపతి సురేష్‌తో కలిసి పరిశీలించారు. కార్తీక పౌర్ణమి జాతరకు సుమారు 300 మంది పోలీసు అధికారులతో పాటు సిబ్బంది ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఆయన మాట్లాడుతూ కార్తీక పౌర్ణమి రోజున సుమారు 50 వేలపైగా మంది భక్తులు తరలిరానున్న నైపథ్యంలో స్వామి దర్శనం కోసం వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక వసతులను ఏర్పాటు చేయాలన్నారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా మంచి నీటి వసతి, క్యూలైన్, క్లాక్ రూములు, ప్రసాదముల కౌంటర్లు, ప్రత్యేక దర్శనం టిక్కెట్ కౌంటర్, వాహనల పార్కింగ్ తదితర కార్యక్రమాల నిర్వహణపై ఆలయ అధికారులతో చర్చించారు. అనంతరం పోలీసు సిబ్బంది తగ్గిన సూచనలు, సలహాలు ఇచ్చారు.

కేసుల పరిష్కారానికి కృషిచేయాలి



మాట్లాడుతున్న జిల్లా జడ్జి ఎంవీ రమేష్

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఈ నెల 15న నిర్వహించనున్న లోక్ అదాలత్‌లో అత్యధిక కేసుల పరిష్కారానికి కృషి చేయాలని జిల్లా సీనియర్ జడ్జి ఎంవీ రమేష్ అన్నారు. సోమవారం కోర్టు ఆవరణలో పోలీసులు, అటవీ శాఖ, ఎక్సైజ్ శాఖ పోలీసులతో పాటు బార్ అసోసియేషన్ సభ్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్‌లో సివిల్, క్రిమినల్, అటవీ, ఎక్సైజ్ కేసులు రాజీమార్గంలో పరిష్కరించేలా ఆయా శాఖల అధికారులు కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి యువరాజ, న్యాయవాదులు అమిత్‌కౌర్, డీఎఫ్‌వో సుశాంత్ సుకదేవ్, డీఎస్పీ వహిదుద్దీన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రవీందర్, పీపీ జగన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పశువులను అక్రమంగా తరలిస్తున్న వాహనం పట్టివేత



వాహనంలో ఉన్న పశువులు

చెన్నూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కిష్టంపేట గ్రామ సమీపంలోని వై జంక్షన్ వద్ద పశువులను తరలిస్తున్న ఓ వాహనాన్ని పట్టుకున్నట్లు సీఐ దేవేందర్‌రావు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం మందమర్రికి చెందిన ఇద్దరు వ్యక్తులు మహారాష్ట్ర నుంచి వాహనంలో అక్రమంగా పశువులను తరలిస్తున్నారనే సమాచారం మేరకు కిష్టంపేట వై జంక్షన్ వద్ద వాహనాలను తనిఖీ చేస్తుండగా పశువులతో ఉన్న వాహనాన్ని పట్టుకున్నామన్నారు. వాహనాన్ని చెన్నూరు పోలీస్‌స్టేషన్‌కు తరలించి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వాహనంలో నాలుగు ఆవులు, నాలుగు ఎద్దులు, నాలుగు దూడలు ఉన్నాయని తెలిపారు. పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి శివలింగాపూర్‌లోని గోశాలకు తరలించినట్లు తెలిపారు. పశువులను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

- అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని..

చెన్నూరుకు చెందిన ఓ కాంగ్రెస్ నాయకుడు పశువులను తరలిస్తున్న వాహనదారుల నుంచి అక్రమంగా డబ్బులు వసూళ్లకు పాల్పడుతున్న సోషల్ మీడియాలో వీడియోలు చక్కర్లు కొడుతున్నాయి. డబ్బులు కూడా వసూలు చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

న్యూసెన్స్ కేసులో ఇద్దరి అరెస్ట్



వివరాలు వెల్లడిస్తున్న ఎస్‌హెచ్‌వో ప్రమోద్‌రావు

మంచిర్యాల క్రైం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) మంచి ర్యాల పట్టణం రాజీ వ్‌నగర్‌కు చెందిన సతీష్, రాజును అరె స్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు మంచి ర్యాల ఎస్‌హెచ్‌వో ప్రమోద్‌రావు తెలి పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆదివారం రాత్రి కిరాణా షాపు వద్ద కొందరు వ్యక్తులు మద్యం సేవిస్తూ న్యూసెన్స్ చేస్తున్నారని 100కు ఫిర్యాదు అందింది. దీంతో బ్లూకోల్ట్స్ సిబ్బంది అక్కడకు వెళ్లారు. షాపు వద్ద చిప్పకుర్తి సతీష్, సబ్బని రాజు, నరేష్ మద్యం తాగుతున్నారు. మద్యం తాగవద్దని, వెళ్లిపోవాలని హెచ్చరిచండంతో సతీష్, రాజు పోలీసు సిబ్బందిపై దాడికి యత్నించారు. విధులకు ఆటంకం కలిగించారు. వారిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ప్రమోద్‌రావు తెలిపారు.

పెద్దవాగు వంతెనపై గుంతలు



వంతెనపై ఏర్పడిన గుంతలు

ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు

కాగజ్‌నగర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కాగజ్‌నగర్ పెద్దవాగు వంతెనపై గుంతలు ఏర్పడ్డాయి. కాగజ్‌నగర్ నుంచి ఈ మార్గం గుండా వెళ్లే వాహనాల వారికి ఇబ్బందులు తప్పడం లేదు. పెద్దవాగు వంతెనపై ఉన్న గుంతలతో ఆటోలు, ద్విచక్ర వాహనదారులు నిత్యం ఇబ్బంది పడాల్సి వస్తోంది. ఈ గుంతల్లోనే చువ్వలుపైకి తేలి ఉన్నాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనన్న భయంతో ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. గతంలో పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లిన కూడా పట్టించుకోవటం లేదని పలువురు ప్రయాణికులు వాపోతున్నారు. కేవలం కంటి తుడుపుచర్యలుగా తాత్కాలిక పనులు చేసి వదిలేస్తున్నారని, దీంతో కేవలం రెండు నెలల్లో మళ్లీ గుంతలు దర్శనమిస్తున్నాయని వాహనదారులు తెలుపుతున్నారు. వర్షాలు కురిసినప్పుడు వర్షం నీరు ఈ గుంతల్లో చేరి కన్పించకుండా ఉంటుందని, దీంతో అదుపు తప్పి పడిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈమార్గం గుండా ఎస్పీఎం మిల్లు భారీ లోడ్‌తో ముడిసరుకుతో లారీలు కూడా వస్తుంటాయి. దీంతో వంతెన కూడా కంపిస్తోందని పలువురు చెబుతున్నారు. భారీ వర్షాలు కురిస్తే కింద ఉండే పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తోందని, దీంతో ఎప్పుడు ఏం జరుగుతోందని తెలియక టెన్షన్‌తో ప్రయాణాలు చేయాల్సిన పరిస్థితి వస్తోందని పలువురు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే గుంతలను పూడ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని అంతా కోరుతున్నారు.

గుంతలతో ఇబ్బందులు..

బామండ్ల నర్సయ్య, కాగజ్‌నగర్



పెద్దవాగు వంతెనపై గుంతలు ఏర్పడ్డాయి. ఈ గుంతల్లో వర్షం నీరు నిండిందంటే కన్పించని పరిస్థితి ఉంటుంది. ద్విచక్రవాహనంపై వచ్చే వారికి ఇబ్బంది కలుగుతోంది. అధికారులు వెంటనే స్పందించి గుంతలను పూడ్చిలా తగిన చర్యలు తీసుకోవాలి. ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి.

అపార్ట్‌మెంట్ పైనుంచి పడి బాలుడి మృతి



సహర్ష్ (ఫైల్)

మంచిర్యాల క్రైం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మంచిర్యాల పట్టణం గౌతమినగర్‌లో అపార్టుమెంట్ పైనుంచి ప్రమాదవశాత్తు కింద పడి బాలసంకుల సహర్ష్ (10) అనే బాలుడు మృతి చెందాడు. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం నిర్మల్‌కు చెందిన రాజశేఖర్ శృతి దంపతులు వారి కుమారుడితో కలిసి మంచిర్యాలకు ఓ పెళ్లి వేడుకకు వచ్చారు. ఈ క్రమంలో బంధువుల ఇంటికి రాగా సహర్ష్ అపార్ట్ మెంట్‌లోని పెంట్ హౌజ్‌పైకి ఎక్కి ఆడుకుంటుండగా ప్రమాదవశాత్తు కింద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కుమారుడి మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించిన ఘటన స్థానికులను కలచివేసింది.

ప్రజావాణిలో ఫిర్యాదు

మందమర్రిరూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజావాణిలో వెంకటాపూర్ గ్రామానికి చెందిన మహిళ తన భూమిని మరొకరి పేరు మీదకు తనకు తెలియకుండా రెవెన్యూ అధికారులు మార్చారని ఎంపీడీవో రాజేశ్వర్‌కు ఫిర్యాదు చేసింది. తన భూమిని తన పేరు మీద చేసి తనకు న్యాయం చేయాలని కోరింది.

ఆర్థిక సహాయం

హాజీపూర్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి) : ముల్కల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు బేర ప్రభాకర్ రోడ్డు ప్రమాద బాధిత కుటుంబ సభ్యులకు పరిహారం అందించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మంతెన శ్రీనివాస్, పోతురాజుల సత్తయ్య, బయ్యా మధుకర్, బొలిశెట్టి శ్రీనివాస్ కుటుంబసభ్యులకు ఒక్కో కు టుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం డీసీపీ భాస్కర్ చేతుల మీదుగా అందించారు.

చేప పిల్లల పంపిణీని పారదర్శకంగా నిర్వహించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

- మంత్రి వాకిటి శ్రీహరి

ఆసిఫాబాద్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నీటి వనరులలో మత్స్యకారుల సంక్షేమం కోసం చేప పిల్లలు వదిలే కార్యక్రమాన్ని పారదర్శకంగా నిర్వహించాలని రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిడి శ్రీహరి ఆదేశించారు. హైదరాబాద్‌లోని సచివాలయం నుంచి ఇతర ఉన్నతాధికారులతో కలిసి సోమవారం వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, అదనపు కలెక్టర్‌లు, మత్స్య శాఖ అధికారులు, కమిటీ ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ నెలాఖరు వరకు రాష్ట్రంలోని అన్ని చెరువులు, రిజర్వాయర్‌లలో చేప పిల్లలను వదిలే కార్యక్రమం పూర్తి చేయాలన్నారు. కలెక్టర్ పర్యవేక్షణలో కార్యక్రమం విజయవంతం చేయాలని సూచించారు. జిల్లా మత్స్య శాఖ ఆధ్వర్యంలో రూట్ మ్యాప్ రూపొందించాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సముదాయంలో వీసీ హాల్ నుంచి కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా మత్స్యశాఖ, పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 261 చెరువులు, రిజర్వాయర్‌లు, పెద్ద చెరువులను గుర్తించామన్నారు. ఈ నెలాఖరులోగా అన్ని చెరువుల్లో చేప పిల్లలను వదిలే కార్యక్రమం పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తామని తెలిపారు. 30 నుంచి 40 మిల్లీమీటర్ల సైజు గల 66 లక్షల చేపపిల్లలు వదిలే కార్యక్రమం రూపొందించినట్లు తెలిపారు.

నీటి సంరక్షణపై సమీక్ష

జిల్లాలో 2.50 హెక్టర్ల కంటే ఎక్కువ నీరు నిలిచిన ప్రాంతాలను సర్వే చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. సోమవారం కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ దీపక్ తివారి, ఎం.డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్‌కుమార్, ఆర్డీవో లోకేశ్వర్‌రావులతో కలిసి రెవెన్యూ, నీటి పారుదల, అటవీ, పంచాయతీ రాజ్, వ్యవసాయ శాఖ అధికారులతో సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం నీటి సంరక్షణపై తీసుకోవాల్సిన చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 2.50 హెక్టార్ల విస్తీర్ణం కంటే ఎక్కువ ఉన్న నీటి వనరులు దాదాపు 150 వరకు ఉన్నాయని వాటిని సర్వే చేసి మ్యాప్‌లు సిద్ధం చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ జాస్టిన్ జోల్, జిల్లా పంచాయతీ అధికారి భిక్షపతి, జిల్లా వ్యవసాయాధికారి వెంకటి, నీటి పారుదల వాఖ అధికారి గుణవంతరావు, తదితరులు పాల్గొన్నారు.

టోంకిని ఆలయం వద్ద ఏర్పాట్లు పూర్తి

- నేడు కాగజ్‌నగర్ నుంచి భక్తుల మహా పాదయాత్ర - ఏర్పాట్లను పరిశీలించిన డీఎస్పీ

సిర్పూర్(టి), నవంబరు 3(ఆంధ్రజ్యోతి): సిర్పూర్(టి) మండలంలోని టోంకిని సిద్ధి హనుమాన్ ఆలయంలో మంగళవారం కాగజ్‌నగర్ పట్టణం నుంచి నిర్వహించనున్న 24వ మహాపాదయాత్రకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగజ్‌నగర్ డీఎస్పీ వహిదోద్దీన్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 150 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఆలయ సమీపంలోని పెన్‌గంగా ప్రాంతంలో భక్తులు పుణ్యస్నానాలు చేయడానికి వాగులోకి దిగకుండా జాగ్రత్తలు చేపట్టడం జరిగిందన్నారు. భక్తుల సౌకర్యార్థం అడుగడుగున బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, అలాగే సిర్పూర్(టి)-కౌటాల ప్రధాన రహదారిపై ఒక్క రోజు వాహనాల దారి మళ్లిస్తామన్నారు. పెద్ద వాహనాలు రాకుండా కౌటాల, బెజ్జూరుకు వెళ్లే వాహనాలను గన్నారం, కొత్త అనుకోడ మీదుగా వెళ్లాలని, కాగజ్‌నగర్ మీదుగా వచ్చే వాహనాలు సైతం గన్నారం మీదుగా వెళ్లాలని, వాహనదారులు గమనించి సహకరించాలని కోరారు. ఆలయ పరిసరాల్లో భక్తుల సౌకర్యార్థం షామియానాలు, బారికేడ్లను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో కౌటాల సీఐ సంతోష్‌కుమార్, ఎస్సై సురేష్, ఆలయ కమిటీ సభ్యులు మారుతి తదితరులు ఉన్నారు.



ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన క్యూలైన్లు

పేకాట రాయుళ్ల అరెస్టు

దహెగాం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలం బీబ్రా గ్రామంలో పేకాట ఆడుతున్న అదుగురిని అరెస్టు చేసినట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రాణాప్రతాప్ తెలిపారు. తమకు అందిన సమాచారం మేరకు ఆదివారం రాత్రి గ్రామంలో దాడులు నిర్వహించగా గ్రామానికి చెందిన ఐదుగురు పేకాట ఆడుతూ పట్టుబడినట్లు తెలిపారు. ఈ దాడిలో ఎస్సై రాజు, కానిస్టేబుళ్లు మహమూద్, విజయ్, రమేష్, హోంగార్డు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రై సైకిళ్ల పంపిణీ

ఆసిఫాబాద్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ జిల్లా దివ్యాంగుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం దివ్యాంగులు షేక్ తాజ్, దెబ్బటి గణేష్‌లకు ట్రై సైకిళ్ల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఇస్లాం బీన్ హనస్ తదితరులు పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ సభ్యత్వ నమోదు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఆసిఫాబాద్ పట్టణంలోని మోడల్ స్కూల్‌లో సోమవారం పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం నాయకులు సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు తిరుపతి, నితీన్, అయ్యూబ్ ఖాన్, వంశీ, తరుణ్, సమీర్, లక్ష్మణ్, దేవదాస్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే పోటీలు

మందమర్రిరూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఆదర్శ పాఠశాలలో సోమవారం జోనల్ స్థాయి కరాటే పోటీలను నిర్వహించారు. ఈ పోటీలను మంచిర్యాల జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రెటరీ యాకూబ్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడా పోటీల్లో పాల్గొంటే వారి భవిష్యత్ బాగుంటుందన్నారు. క్రీడలతో మానసిక స్థైర్యం పెరుగుతుందని, శరీరం ధృడంగా మారుతుందన్నారు. పోటీలకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి సుమారు 60 మందికి పైగా క్రీడాకారులు పాల్గొన్నారని తెలిపారు. జోనల్ స్థాయిలో ఎంపికైన వారు పెద్దపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి జట్టు ఎంపిక పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ పెద్దన్న, పీడీ చిన్నక్క, నిర్వహకులు రంగు శ్రీనివాస్, సీనియర్‌కరాటే మాస్టర్లు హరికృష్ణ, వెంకటేష్, నరేష్, వంశీ, సాహిత్ పాల్గొన్నారు.

బుగ్గ దేవాలయానికి భక్తుల తాకిడి



దీపాలు వెలిగిస్తున్న భక్తులు

బెల్లంపల్లి, నవంబరు 3 (ఆంధ్రజోతి): మండలంలోని కన్నాల గ్రామ పంచాయతీలో గల బుగ్గరాజరాజేశ్వరస్వామి దేవాలయానికి సోమవారం భక్తుల తాకిడి నెలకొంది. కార్తిక సోమవారం నేపథ్యంలో భక్తులు బుగ్గదేవాలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివలింగానికి అభిషేకాలు చేపట్టారు. పాత బెల్లంపల్లిలోని ఆకనెపల్లి గ్రామానికి చెందిన భజన బృందం భజన కార్యక్రమం చేపట్టింది.

పని నైపుణ్యంతోనే గుర్తింపు



బహుమతి అందిస్తున్న ప్రాజెక్టు ఆఫీసర్

మందమర్రిటౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సంస్థలో పనిచేసే ప్రతి ఉద్యోగి పని నైపుణ్యం ద్వారా ప్రత్యేక గుర్తింపుతో పాటు బహుమతులు సాధిస్తారని కేకే ఓసీపీ ప్రాజెక్టు అధికారి మల్లయ్య తెలిపారు. సోమవారం ఏరియాలోని కేకే ఓసీపీలో ఉత్తమ పనితీరు కనబర్చిన ఉద్యోగులకు బహుమతులు అందజేసి మాట్లాడారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తూ సమయంతో సంబంధం లేకుండా త్వరగా పని పూర్తి చేసే వారు ఇతర ఉద్యోగులకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. పనినైపుణ్యం గల ఉద్యోగులను సింగరేణి వెన్నుతట్టి ప్రోత్సహిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, ఇంజనీర్ వెంకటవంశీధర్, మేనేజర్ రామరాజు, అధికారుల సంఘం అధ్యక్షుడు రమేష్, ఏఐటీయూసీ ప్రతినిధి కంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

హెల్త్‌కార్డులు రెన్యువల్ చేసుకోవాలి

మందమర్రిటౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): సింగరేణిలో పనిచేసి ఉద్యోగ విరమణపొందిన మాజీ ఉద్యోగులు వారి పింఛన్‌తో పాటు హెల్త్ కార్డులకు సంబంధించి మీ సేవలో లైఫ్ సర్టిఫికెట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని మందమర్రి పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్ సూచించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఏ విధంగా దరఖాస్తు చేసుకుంటారో అదే పద్ధతిలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుతం పనిచేస్తున్న వారు తెలిసిన మాజీ ఉద్యోగులకు సమాచారం ఇవ్వాలన్నారు. మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

నేటి నుంచి కంపెనీ లెవల్ కల్చరల్ పోటీలు

- ముస్తాబైన సీఈఆర్ క్లబ్

- 11 ఏరియాల కళాకారుల రాక



పోటీలకు ముస్తాబైన సీఈఆర్ క్లబ్

మందమర్రిటౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మందమర్రి ఏరియాలోని సింగరేణి సీఈఆర్ క్లబ్ కంపెనీ లెవల్ కల్చరల్ పోటీలకు ముస్తాబైంది. మంగళవారం నుంచి రెండు రోజుల పాటు పోటీలు జరుగనున్నాయి. పోటీలకు సింగరేణి వ్యాప్తం గా 11 ఏరియాల కళాకారులు హాజరు కానున్నారు. పోటీల్లో విజయం సాధించిన కళాకారులను ఏరియా కళాకారుల టీంల నుంచి కోల్‌ఇండియా పోటీలకు ఎంపిక చేయనున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకొని ఏరియాలోని కళాకారుల కల్చరల్ టీం సభ్యులు సాదనవేని ప్రభాకర్, ఎగ్గటి రాజేశ్వర్‌రావు, సుదర్శన్‌తో పాటు హేమంత్ వారివారి వాయిద్యాల్లో నిమగ్నమయ్యారు. వారం రోజులుగా వారు పాటలతో పాటు వాయిద్యాలతో సాధన చేస్తున్నా రు. గత సంవత్సరం కోల్‌ఇండియా పోటీల్లో మందమర్రి ఏరియా ప్రథమ బహుమతి సాధించింది. ఈసారి కూడా బహుమతి లక్ష్యంగా సాధన చేస్తున్నారు. కంపెనీ లేవల్ పోటీలకు సంబంధించి సీఈఆర్ క్లబ్‌లో ఏర్పాట్లు చేశారు. ఏర్పాట్లను జీఎం రాధాక్రిష్ణ పర్యవేక్షిస్తున్నారు. పోటీలకు వస్తున్న కళాకారులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు. కళాకారుల కల్చరల్ మీటింగ్‌కు సంబంధించి సాంస్కృతిక జెండాలను కూడా ఆవిష్కరించారు. మొత్తానికి రెండు రోజుల పాటు కంపెనీ లేవల్ కల్చరల్ మీటింగ్ పోటీలకు కొత్తశోభ సంతరించుకుంది.

కంపెనీ లెవెల్ పోటీలకు ఏర్పాట్లు

- జీఎం రాధాకృష్ణ, మందమర్రిఏరియా



మందమర్రిలోని సింగరేణి సీఈఆర్ క్లబ్‌లో నిర్వహించే కంపెనీ లెవెల్ సంస్కృతిక పోటీలకు ఏర్పాట్లు పూర్తి చేశాం. కళాకారులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం. 11 ఏరియాల నుంచి కళాకారులు హాజరవుతున్నారు. మందమర్రి ఏరియా కళాకారులు సాధనలో నిమగ్నమయ్యారు. రెండు రోజుల పాటు సాగే ఈ పోటీలు ఉత్కంఠ భరితంగా సాగనున్నాయి. క్రీడాకారులకు యాజమాన్యం అండగా ఉంటుంది. సింగరేణి ఈసారి కోలిండియాలో పతకాలు సాధించేందుకు కృషి చేయాలి.

సమస్యల పరిష్కారానికి సమావేశాలు నిర్వహించాలి

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాజ్‌కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న రాజ్‌కుమార్

శ్రీరాంపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : కార్మికుల సమస్యల పరిష్కారానికి సింగరేణి యాజమాన్యం పీరియాడికల్ సమావేశాలు నిర్వహించాలని ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రాజ్‌కుమార్ అన్నారు. సీసీసీ-శ్రీరాంపూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో అనేక స్ట్రక్చర్ సమావేశాలు జరిగేవని, ఇప్పుడు యాజమాన్యం వాటిపై దృష్టి సారించడం లేదన్నారు. సింగరేణి సీఎండీ సమావేశాలను పట్టించుకోవడం లేదని ఆరోపించారు. అలాగే ఈ ఏడాది మార్చి తరువాత నుంచి మెడికల్ బోర్డు ఏర్పాటు చేయడం లేదన్నారు. హయ్యర్ రిఫరల్ కేసుల్లో కార్మికులకు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికే మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన కార్మికుల పిల్లలకు వెంటనే ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. నూతన ఓసీపీలలో బొగ్గును సింగరేణి ఉద్యోగుల ద్వారా మాత్రమే తీయాలన్నారు. కానీ యాజమాన్యం ఓబీ, బొగ్గు వెలికితీతను ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పగించే ప్రయత్నం చేస్తోందన్నారు. చాలా గనుల్లో 75 శాతం మిషనరీ బ్రేక్‌డౌన్ అయ్యాయని, కనీసం ల్యాంపులు లేని పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి రావాల్సి 42 వేల కోట్ల రూపాయలను వెంటనే రావట్టాలని ఆయన డిమాండ్ చేశారు. సొంతింటి పథకం, మారుపేర్లు సమస్యల పరిష్కారం, క్లర్కుల ఖాళీలు పూరించకపోతే తాము సమ్మె చేస్తామని ఆయన హెచ్చరించారు. వెంటనే యాజమాన్యం స్పందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఉప ప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, నాయకులు కొట్టె కిషన్ రావు, రాజేశ్వర్‌రావు, బాలకృష్ణ, శ్రీనివాస్, చంద్రమోహన్, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.



5 స్టార్ రేటింగ్‌తో సింగరేణికి పేరు తీసుకురావాలి



సమీక్ష నిర్వహిస్తున్న జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ఫైవ్ స్టార్ రేటింగ్‌తో సింగరేణికి పేరు తీసుకురావాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్(రక్షణ) జీఎం రఘుకుమార్, బెల్లంపల్లి రీజియన్(రక్షణ) జీఎం మధుసూదన్ అన్నారు. ఏరియాలోని ఆర్కే 6, ఆర్కే న్యూటెక్ గనుల్లో నిర్వహిస్తున్న ఫైవ్ స్టార్ రేటింగ్ పనులను సోమవారం వారు తనిఖీ చేశారు. ఈ నెల 5, 6 తేదీల్లో కమిటీ సభ్యులు పర్యటిస్తారని, నిర్దిత సమయానికంటే ముందుగానే సంబంధిత పనులు చేపట్టాలని సూచించారు. భద్రతా ప్రమాణాలు, పర్యావరణ పరిరక్షణ, కార్మిక సంక్షేమం, రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. ఆయా గనుల కార్యకలాపాలు రేటింగ్ ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలన్నారు. సమావేశంలో ఆర్కే 7, 7ఏ గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, ఆర్కే 5, 6 ఏజెంట్ శ్రీధర్, ఏరియా ఇన్‌చార్జి ఇంజనీర్ సాంబశివరావు, డీజీఎంలు అనిల్ కుమార్, ఆనంద్‌కుమార్, రవీందర్, మల్లయ్య, విజయ్ కుమార్, హరినారాయణ, డిప్యూటీ సీఎంఓ డాక్టర్ రమేష్‌బాబు, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలి

శ్రీరాంపూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రతీ గని నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం మునిగంటి శ్రీనివాస్ అన్నారు. బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత, ఉద్యోగుల గైర్హాజరుపై ఆర్కే 5 గని అధికారులతో సోమవారం ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ నెలలో ఆర్కే 5 గని 23 వేల టన్నుల బొగ్గును ఉత్పత్తి చేయాల్సి ఉందన్నారు. ప్రతీరోజు రక్షణ సూత్రాలు, రక్షణ నియమాలపై అవగాహన పెంచుకొని బొగ్గును వెలికితీయాలన్నారు. గనిలో పనిముట్ల కొరతలేకుండా చూడాల్సిన బాధ్యత మేనేజర్‌పై ఉందన్నారు. నాణ్యతా, ప్రమాణాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. ఆర్కే 5, 6 ఏజెంట్ శ్రీధర్, గని మేనేజర్ సుధీర్ కుమార్ ఝా, ఐఈడీ అధికారి సాయికిరణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వినోద్ అందుబాటులో ఉండాలి

బెల్లంపల్లి, నవంబరు3 (ఆంధ్రజ్యోతి): ఎమ్మెల్యే గడ్డం వినోద్ ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షుడు మహ్మద్‌గౌస్ అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కా ర్యాలయంలో ఎమ్మెల్యే ఉండడం లేదని దీం తో ప్రజలు ఎవరితో సమస్యలు చెప్పుకోలే క ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ఎన్నో ఏళ్లుగా రోడ్డుపై వ్యాపారం చేసుకుంటూ జీవనోపాధి పొందే వీధి వ్యాపారులు రోడ్డున పడ్డారని వీరికి ఎమ్మెల్యే న్యాయం చేయాలని కోరారు. మూడు రోజుల నుంచి రోడ్డు వెడల్పులో భాగంగా వీధి వ్యాపారు లను భయభ్రాంతులకు గురి చేస్తూ దుకా ణాలను కూల్చివేయడం సరైందికాదన్నారు.

నిత్యవసర సరుకుల పంపిణీ

కాసిపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ముత్యంపల్లికి చెందిన చిన్నారి చొప్పరి అక్షరపై రెండునెలల క్రితం కుక్కలు దాడి చేసి గాయపర్చాయి. సోమ వారం వర్త్‌ఓవర్ స్వచ్ఛంద సంస్థ సభ్యులు చిన్నారిని పరామర్శించారు. నెల రోజులకు సరిపడా నిత్యావసర సరుకులు అందిం చారు. సెప్టెంబరు 5న మోడల్ స్కూల్ స మీపంలో ఆడుకుంటున్న అక్షరపై ఊరకు క్కలు దాడి చేసి తీవ్రంగా గాయ పర్చాయి. ఈఘటనలో చిన్నారి తీవ్ర గాయాల పాలు కాగా సంస్థ సభ్యులు చిన్నారి కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించారు.

ఉపాధిలో అవకతవకలకు చెక్..



కూలీల వివరాలు ఈ-కేవైసీ ద్వారా నమోదు...

చివరి దశకు ప్రక్రియ

నస్పూర్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఉపాధి హామీ పథకంలో కూలీల హాజరులో ఏలాంటి అవక తవకలకు తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం ఈ-కేవైసీ ని నిర్వహిస్తోంది. గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కూలీల వివరాల నమోదు ప్రక్రియ కొనసాగుతోంది. మంచిర్యాల జిల్లాలో 306 గ్రామ పంచాయితీల్లో ఉపాధి హామీ పథకం పనులు కొనసాగుతున్నాయి.

ఏ మండలంలో ఎంత శాతం...

ఇప్పటి వరకు పూర్తయిన ఈ-కేవైసీ ప్రక్రియలో కన్నె పల్లి-80.61, చెన్నూరు-83.15, బెల్లం పల్లి-84.45, కోటపల్లి- 84.86, జన్నారం-86.31, జైపూర్-86.44, లక్సెటిపేట -86.89, దండేపల్లి-87.18, కాసీపేట-87.33, భీమిని- 87.55, వేమన పల్లి-87.93, తాండూరు-89.93, భీమారం - 90.18, హాజీపూర్-94.27, మందమర్రి-94.33, నెన్నెల-95.23 శాతం శుక్రవారం నాటికి పూర్తయింది.

నవంబరు మొదటి వారం ఈ-కేవైసీ ప్రక్రియ ముగియనుంది. జిల్లాలో కూలీలు 1,28,618 మంది కాగా 1,12,130 మంది కూలీలు ఈ-కేవైసీ పూర్తి చేసుకున్నారు. జిల్లాలో కూలీల వివరాల నమోదు ప్రక్రియ శుక్రవారం నాటికి 87.18 శాతానికి చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా క్షేత్ర స్థాయిలో ఉపాధి హామీ కూలీల ఫొటోలను సేకరించే పనిలో సిబ్బంది నిమ గ్నమయ్యారు. జాబ్ కార్డు కలిగి ఉన్న కూలీల ఫొటో లు, ఆధార్, జాబ్ కార్డులతో అనుసంధానం ప్రక్రియ చివరి దశకు చేరింది.

ఉపాధి హామీ పనులకు కూలీలు ఒకరికి బదులు మరొకరు వచ్చి హాజరు వేసుకోవడం, పనులు చేయ డం తదితర అవకతవకలకు తావు లేకుండా ఈ-కేవైసీ ద్వారా చెక్ పడనుంది. ఏవరి పేరు నమోదు అయి ఉంటుందో వాళ్లే వచ్చి పనులు చేయాల్సి ఉంటుంది. తద్వారా ఉపాధి హామీలో అక్రమాల నివారణకు ఎంతో ఉపయోగపడుతుందని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా కూలీలు ఉపాధి పొందడం, హాజరు తదితరాలు పెరిగే అవకాశం ఉంటుంది.

కూలీలకు అవగాహన కల్పిస్తున్నాం.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి కిషన్



జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు ఈ-కేవైసీ పట్ల అవ గాహన కల్పిస్తున్నాం. అందరూ తప్ప ని సరిగా ఈ ప్రక్రియలో పాల్గొనాలి. ఈ- కేవైసీ ఉన్న వారికే ఉపాధి హామీ పథకంలో పనుల కేటాయింపులు ఉంటాయి. కచ్చి తంగా కూలీలు ఈ-కేవైసీ కలిగి ఉండాలి. నవంబరు మొదటివారంలో ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేస్తాం.



ఉపాధి కూలీల ఈ-కేవైసీని నమోదు చేస్తున్న జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్

వీధి వ్యాపారులకు ప్రత్యామ్నాయం చూపాలి

బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య



పట్టణంలో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య

బెల్లంపల్లి, నవంబరు3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలో రోడ్డు విస్తరణలో భాగంగా దుకాణాలు కోల్పోయిన వీధి వ్యాపారులకు మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద వీధి వ్యాపారులతో మాట్లాడారు. రోడ్డు విస్తరణలో భాగంగా వందలాది మంది తమ జీవనోపాధి కోల్పోయి రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వీధి వ్యాపారులకు ముందస్తు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టక దుకాణాలు కూల్చివేయడం సరైందికాదన్నారు. వెంటనే బాధితులకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని అలాగే ఇంటిగ్రేటెడ్ కూరగాయల మార్కెట్ సముదాయాన్ని పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సత్యనారాయణ, యూత్ అధ్యక్షులు అరుణ్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు భూమి పూజ

బెల్లంపల్లి, నవంబరు3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని 12వ వార్డు కాల్ టెక్స్ ఏరియాలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సోమవారం మాజీ కౌన్సిలర్ నెల్లి శ్రీలత భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారంతో పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయని లబ్ధిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ హయాంలోనే పేదలందరికి ఇళ్లు మంజూరయ్యాయని, రానున్న మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్‌వైపే ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నెల్లి రమేశ్, నెల్లి సమ్మయ్య, సత్తన్న, నర్సయ్య, వార్డు ఆఫీసర్ పురుషోత్తంతో పాటు లబ్ధిదారులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్ల పేరుతో కోట్లు స్వాహా..

(5వ పేజీ తరువాయి)

ఇసుక మాఫియా, సింగరేణి ఓపెన్ కాస్టు భూముల్లో చేతివాటం, గుప్త నిధుల తవ్వకాల వరకు అక్రమ మార్గంలో సంపాదిస్తూ అనతి కాలంలోనే కోట్లకు పడగలెత్తి హాట్ టాపిక్‌గా మారాడు. డీలర్ శీను వ్యవహారాల్లో రెవెన్యూ, పోలీస్ అధికారుల మెడకు ఉచ్చు బిగుసుకుంటున్నా, వారిలో మార్పు రాకపోవడం గమనార్హం.

ఓసీపీ భూముల్లో చేతివాటం....

జైపూర్ మండలం ఇందారం గ్రామంలోని ఐకే 1, 1 ఏ గనులను ఓసీపీగా మార్చడం కోసం సింగరేణి అధి కారులు అవసరమైన 640.10 ఎకరాల భూములను సేకరించేందుకు 2016లో కలెక్టర్ అనుమతితో డ్రాఫ్ట్ డి క్లరేషన్‌ను జారీ చేశారు. ఓసీపీ ఏర్పాటు చేసేందుకు సేకరిస్తున్న భూముల్లో అధిక నష్టపరిహారం పొందే నెపంతో తాటిపెల్లి శ్రీనివాస్ గోదావరి నది సమీపంలో ఉన్న ఇందారం శివారు సర్వే నెంబర్ 406లో తన తల్లి పేరిట ఉన్న 4.32 ఎకరాలను నాన్ అగ్రికల్చర్ భూము లుగా మారుస్తూ నాలా కన్వర్షన్ పొందాడు. అలా ఎకరాకు రూ. 24.60 ధర ఉన్న సింగరేణి భూములను నాలా మార్చడం ద్వారా మూడు రెట్లు అధికంగా లబ్ధి పొందగా, రూ. 3 కోట్ల పై చిలుకు చేతులు మారాయి. ఓసీపీ కోసం సేకరించే భూములకు సంబంధించి గోదావరి జలాల్లో కలిసిపోయిన కొంత భాగం భూమిని సింగరేణి ఓసీపీ కొంద పోతున్నాయని పేర్కొంటూ జైపూర్ తహసీల్దార్ తాటిపెల్లి శ్రీనివాస్‌కు మేలు చేకూర్చే విధంగా రిపోర్టు తయారు చేశారు. ఈ విషయంలో డీలర్ శీనుకు సహకరించిన జైపూర్ మండల తహసీల్దార్ ప్రసాద్‌వర్మ, డిప్యూటీ తహసీల్దార్ పోచయ్యలను 2020 డిసెంబరు 21న కలెక్టర్ సస్పెండ్ చేశారు. పరోక్ష భాగస్వామైన ఆర్డీవోలు శ్రీనివాస్, రమేష్‌లు దీర్ఘకాలిక సెల వుల్లో వెళ్లిపోయారు.

గుప్త నిధుల తవ్వకాల్లోనూ...

భీమారం ప్రాంతంలోని మాంతమ్మ ఆలయం వద్ద గుప్త నిధుల కోసం తవ్వకాలు జరుపుతున్నారనే సమాచారంతో 2018లో భీమారం పోలీసులు దాడులు జరిపి, పలువురిని అదుపులోకి తీసుకున్నారు. దాడుల సంద ర్భంగా పోలీసులు స్వాధీనం చేసుకున్న జేసీబీతోపాటు ఒక ద్విచక్ర వాహనాన్ని భీమారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ అనువైన స్థలం లేకపోవడంతో జైపూర్ పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. కొద్ది రోజుల తరువాత పోలీస్ స్టేషన్ నుంచి జేసీబీ మాయం కావడం తీవ్ర కలకలం రేపింది. మాయమైన జేసీబీ తాటిపెల్లి శ్రీనివాస్‌ది కాగా, ఈ తతంగం వెనుక పెద్ద మొత్తంలో చేతులు మారినట్లు ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ జరిపిన పోలీస్ ఉన్నతాధికారులు పోలీస్ స్టేషన్ నుంచి జేసీబీ మాయం కావడంలో జైపూర్‌లో పని చేసిన ఓ ఎస్సై పాత్ర ఉందని నిర్ధారించి, అతనిపై సస్పెన్షన్ వేటు వేశారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

కాసిపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని దేవాపూర్ ఎస్ఐ గంగారాం అన్నారు. సోమవారం కొండాపూర్‌యాప వద్ద వాహనదారులకు, స్థానికులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్రవాహనదారుడు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీటు బెల్టు ధరించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పోలీసులు పాల్గొన్నారు.

అక్రమ డిప్యూటేషన్‌లతో నష్టపోతున్న విద్యార్థులు

-పట్టించుకోని అధికారులు



ధర్మారావుపేటలో ప్రాథమిక పాఠశాల విద్యార్థులు

కాసిపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాలల్లోని ఉపాధ్యాయుల అక్రమ డిప్యూటేషన్‌లు ఆందోళన కలిగిస్తున్నాయి. ఉపాధ్యాయుల సంఘాల పలుకుబడితో కోరుకున్న చోటకు వెళ్లవచ్చనే సంకేతాలు విద్యావ్యవస్థను నిర్వీర్యం చేస్తున్నాయి. ఇటీవల కాసిపేట మండలం ధర్మారావుపేటలోని మండల ప్రజాపరిషత్ పాఠశాలలో చోటు చేసుకున్న ఘటన అందర్ని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. జన్నారం మండలం ఎంపీపీఎస్ కొత్తూరుపల్లి పాఠశాల నుంచి ఎస్.రాజశేఖర్ ఎస్‌జీటీ నుంచి పీఎస్ హెచ్‌ఎం పదోన్నతిపై కాసిపేట మండలం ధర్మారావుపేట ఎంపీపీ పాఠశాలకు ఆగస్టు 27న వచ్చాడు. రెండు నెలలు గడవక ముందే అక్టోబరు 28న మళ్లీ జన్నారం మండలంలోని ఎంపీపీఎస్ అక్కెపల్లిగూడ పాఠశాలకు డిప్యూటేషన్‌పై వెళ్లాడు. దీన్ని నిరసిస్తూ స్థానికులు ఆందోళనలు, నిరసనలు చేపట్టారు. అయి నప్పటికీ అధికారులు డిప్యూటేషన్‌పై పంపేందుకే మొగ్గు చూపారు. జన్నారం మండలంలోని అక్కెపల్లిగూడలో పీఎస్ హెచ్‌ఎం పోస్టు లేకపోయినప్పటికీ అక్కడికి డిప్యూటేషన్‌పై పంపడం విమర్శలకు తావిస్తుంది. ఉపాధ్యాయులను డిప్యూటేషన్‌పై పంపేందుకు స్థానిక కాంప్లెక్స్ పరిధిలో ఉన్న ఖాళీలతో భర్తీ చేయాలి. లేదా మండల పరిధిలోని స్కూళ్లలోకి పంపాలి. తప్పనిసరి పరిస్థితుల్లో అయితే పక్క మండలానికే డిప్యూటేషన్ ఇవ్వాలి. కానీ ఏకంగా సదరు హెచ్‌ఎంను వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న జన్నారం మండలానికి పంపడంతో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. 70 మంది విద్యార్థులున్న ధర్మారావుపేట పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులు ఉండడం విశేషం. గతంలో ఇక్కడున్న మరో ఎస్‌జీటీ ఉపాధ్యాయుడిని కాసిపేట మండలంలోని ముత్యంపల్లి(చిన్నధర్మారం)పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపారు. 70 మందికి ఇద్దరే ఉపాధ్యాయులు ఉండడంతో విద్యార్థులకు నా ణ్యమైన విద్య అందడం లేదు. ధర్మారావుపేట పాఠశాలలో సరిపో యేంత ఉపాధ్యాయులు లేనప్పటికీ పీఎస్ హెచ్‌ఎం గ్రేడ్ పోస్టును డిప్యూటేషన్ చేయరాదనే నిబంధనలు ఉన్నా అక్రమ డిప్యూటేషన్‌కు పాల్పడిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఇప్పటికైనా ధర్మారావుపేట పాఠశాలకు సరిపడేంత ఉపాధ్యాయులను పంపించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయంపై డీఈవో యాదయ్యను వివరణ కోరగా జన్నారం మండలం అక్కెపల్లిగూడ పాఠశాలలో 500 మందికి పైగా విద్యార్థులు ఉన్నారని, అక్కడ ఉపాధ్యాయులు అవసరం ఉండడం వల్ల డిప్యూటేషన్‌పై తీసుకోవడం జరిగిందన్నారు.

విద్యార్థుల హాజరు వంద శాతం ఉండేలా కృషి చేయాలి

బెల్లంపల్లినవంబరు3(ఆంధ్రజోతి): ఇంటర్మీడియట్ విద్యార్థుల హాజరు వందశాతం ఉండేలా కృషి చేయాలని జిల్లా ఇంటర్‌మీడియట్ విద్యా అధికారి కట్కం అంజయ్య అన్నారు. సోమవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను, అలాగే ఎఫ్ఆర్ఎస్ విద్యార్థుల హాజరుశాతం నమోదయ్యే వివరాలను పరిశీలించి మాట్లాడారు. రానున్న ఇంటర్‌మీడియట్ పబ్లిక్ పరీక్షల నేపథ్యంలో హాజరుశాతం పెరగడం వల్ల మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు.

అధ్యాపకులు విద్యార్థుల హాజరుశాతం వందశాతం ఉండేలా కృషి చేయాలని తక్కువ హాజరు ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు సమాచారం అందించాలన్నారు. రాబోయే పరీక్షల్లో జిల్లా స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు విద్యార్థులు, అధ్యాపకులు, తల్లిదండ్రులు కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపాల్ అంజయ్యతోపాటు అధ్యాపకులు పాల్గొన్నారు.



అధ్యాపకులతో మాట్లాడుతున్న జిల్లా ఇంటర్‌మీడియట్ విద్యాధికారి

సామాజిక తనిఖీ ప్రజావేదిక



మాట్లాడుతున్న డీఆర్‌డీవో కిషన్

చెన్నూరు, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : చెన్నూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 15వ విడత సామాజిక తనిఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఇందులో భాగంగా 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు రూ. 5.76 కోట్లతో జరిగిన వివిధ రకాల పనులపై తనిఖీ బృందాలు తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో కిషన్ పాల్గొని పలు అంశాలపై మాట్లాడారు. ముందుగా తనిఖీ బృందం సభ్యులు తనిఖీ నివేదికను అధికారులకు చదివి వినిపించారు. అనంతరం డీఆర్‌డీవో మాట్లాడుతూ ప్రజలకు వంద రోజులు పనులను కల్పించాలన్నారు. ఉపాధి హామీపథకాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజావేదిక నివేదికను ఉన్నతాధి కారులకు అందిస్తామన్నారు. హాజరు నమోదులో చిన్న చిన్న పొరపాట్ల వల్ల రూ. 9 వేల జరిమానా విధించారు. వివిధ పనుల్లో రికార్డుల పరంగా రూ. 22 వేల రికివరికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి కిరణ్, అంబుడ్స్ పర్సన్ శివరాం, ఎస్ఆర్‌పీ రవి, ఎంపీడీవో మోహన్, ఏపీవో గంగాభవాని, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల ఇసుక ట్రాక్టర్ల నిలిపివేత

నెన్నెల, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక టోకెన్ల జారీని నిలిపి వేయాలని మండల ట్రాక్టర్ ఓనర్లు డిమాండ్ చేశారు. నెన్నెల టీ రోడ్డు వద్ద సోమవారం టోకెన్లతో ఖర్జీ నుంచి బెల్లంపల్లికి ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్లను నిలిపివేశారు. ఈ సందర్భంగా నెన్నెల ఓనర్లు మాట్లాడుతూ కొందరు ఇందిరమ్మ ఇళ్ల ఇసుక పేరిట అక్రమ ట్రిప్పులు కొడుతున్నారని ఆరోపించారు. దీంతో ఆన్‌లైన్ ఇసుక బుకింగ్‌పై ఆధారపడే తమ ట్రాక్టర్లకు ట్రిప్పులు రావడం లేదన్నారు. నాయకుల సిఫారసుతో కొందరికే ఇందిరమ్మ ఇళ్ల ట్రిప్పులు వస్తున్నాయన్నారు. ఒకే టోకెన్‌పై రెండు మూడు ట్రిప్పుల ఇసుక చేరవేసుకుంటున్నారని చెప్పారు. వేకువ జామున ఓసారి, అదే టోకెన్‌పై మధ్యాహ్నం మరో ట్రిప్పు కొడుతున్నారని ఆరోపించారు. ఎస్సై ప్రసాద్ అక్కడికి చేరుకొని ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులకు అప్పగించారు. తమకు న్యాయం చేయాలని ట్రాక్టర్ ఓనర్లు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.

2వ వార్డు అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

బెల్లంపల్లి, నవంబరు3 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రెండవ వార్డు అభివృద్ధికి ప్ర త్యేక నిధులు కేటాయించాలని కోరుతూ సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ మేనేజర్‌కు మాజీ కౌన్సిలర్ అప్సర్ ఆధ్వర్యంలో వార్డు ప్రజలు వినతిపత్రం అందజేశారు. వార్డులో సీసీ రోడ్ల నిర్మాణం కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. సీసీ రోడ్ల నిర్మాణాలు లేక వార్డు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వర్షాకాలం నీరు నిలుస్తుండడంతో నడవాలని దుస్థితి ఏర్పడుతుందన్నారు.

ప్రత్యేక నిధులు మంజూరు చేస్తే సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు మరింత అభివృద్ధి చేసుకుంటామని మేనేజర్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో రాంచందర్, శశి, శ్రీనివాస్, సాంబయ్య, సదానందం, రాజుకుమార్‌లు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి చేప పిల్లల పంపిణీ



అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ కుమార్‌దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి) : మత్స్యకారుల సంక్షేమానికి ప్రభుత్వం చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం హైద్రాబాద్ నఉంచి కలెక్టర్, మత్స్యశాఖ అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం చేప పిల్లల కోసం రూ. 122.22 కోట్లు కేటాయించి 83.86 కోట్ల చేప పిల్లలను 26,357 నీటి వనరుల్లో వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. జిల్లా మత్స్యశాఖ రూట్‌మ్యాప్ రూపొందించుకుని ఆ ప్రకారంగా చేప పిల్లలను పంపిణీ చేయాలని తెలిపారు. ఈ నెల 20 లోగా ప్రక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. లక్షెట్టిపేట తహసీల్దార్ కార్యాలయం నుంచి కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ 2025-26 సంవత్సరానికి గాను 223.93 లక్షల చేప పిల్లలను పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. మత్స్యకారుల సంక్షేమానికిచర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. సోమవారం నస్పూర్‌లోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ చంద్రయ్య ఉన్నారు.

పెండింగ్ ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని...

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా



ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

బెల్లంపల్లి, నవంబరు3 (ఆంధ్రజోతి): పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దాగాం శ్రీకాంత్, అభినవ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థుల పట్ల చిన్న చూపు చూస్తుందని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు. ప్రభుత్వం ఫీజురియింబర్స్‌మెంట్ విడుదల చేయకపోవడంతో ప్రైవేటు కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. నాయకులు నిఖిల్, హర్షవర్ధన్, ప్రదీప్, యుసఫ్ పాల్గొన్నారు.

పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో

ప్రభుత్వం ఫీజురియంబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ సోమవారం పీడీఎస్‌యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని ఎస్సీ బాయ్స్ హాస్టల్ ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం దసరా, దీపావళి లోపు రెండు దఫాలుగా స్కాలర్‌షిప్, రీయింబర్స్ మెంట్ విడుదల చేస్తానని ప్రగల్భాలు పలికిందే తప్ప నేటి వరకు విడుదల చేయకపోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 8వేల కోట్లకు పైగా ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు పెండింగ్‌లో ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఫీజురీయింబర్స్ మెంట్ ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో కార్పొరేట్ కళాశాలల్లో ఫీజులు కట్టాలని యాజమాన్యం విద్యార్థులపై ఒత్తిడి గురి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామ్, కాళీదాసు, తిరుపతి, చరణ్, వరుణ్, రవీందర్, వినోద్, రాజు కుమార్‌లు పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బందులు లేకుండా కొనుగోలు చేయాలి

కలెక్టర్ కుమార్ దీపక్

దండేపల్లి నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపట్టి పత్తి కొనుగోలు చేపట్టాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ పరిధిలో దండేపల్లి మండలం కన్నెపల్లి శివారులో శ్రీవెంకటేశ్వర కాటన్ మిల్‌లో సోమవారం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని సంబంధిత శాఖ అధికారులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా పత్తి తేమ శాతాన్ని యంత్రం ద్వారా పరిశీలించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం సీసీఐ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మద్దతు ధర చెల్లించి రైతుల వద్ద నుంచి పత్తి కొనుగోలు చేస్తామన్నారు. రైతులు కూడా దళారులకు కాకుండా నేరుగా సాగు చేసిన పత్తి పంటను సీసీఐ కొనుగోలు కేంద్రంలో విక్రయించాలన్నారు. కార్యక్రమంలో లక్షెట్టిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దాసరి ప్రేమ్‌చందు, వైస్ చైర్మన్ ఆరీఫ్, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా మార్కెటింగ్ అధికారి షహబోద్దీన్, తహసీల్దార్లు రోహత్ దేశ్‌పాండే, దిలీప్‌కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ అధికారులు పాల్గొన్నారు.



సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

న్యూస్ బాక్స్

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

పెంచికలపేట, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ఎర్రగుంట గ్రామానికి చెందిన ఆలం దమోదర్‌కు మంజూరైన రూ21 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం బీజేపీ నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేష్, కాంతారావు, కమలాకర్, శ్యాంరావు, చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

బెజ్జూరు: బెజ్జూరు మండలంలో పలువురు బాధితులకు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు ఆదేశాల మేరకు నాయకులు సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రాజారాం, సంజీవ్, మోహన్, ప్రవీణ్, శ్యాంసుందర్, తిరుపతి పాల్గొన్నారు.

ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలి

వాంకిడి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ఉపాధి హామీ పనులను ప్రజలు, రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో జ్యోత్స్న అన్నారు. సోమవారం మండలంలోని బెండార, నవేధరి, ఖమాన, లెండిగూడ గ్రామాల్లో ఉపాధి హామీ పనుల గుర్తింపు కోసం గ్రామసభలు నిర్వహించారు. పనుల కోసం పంచాయతీ కార్యదర్శికి దరఖాస్తు చేసుకుంటే గ్రామసభ ఆమోదంతో పనులు మంజూరు చేస్తామని వివరించారు. ఈ పనులను ఉపయోగించుకుని రైతులు అభివృద్ధి చెందాలని సూచించారు. ఇప్పుడు గుర్తించిన పనుల్లోనే ఎండకాలంలో కూలీలకు పని కల్పించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీవో జావీద్, ఏపీవో శ్రావణ్‌కుమార్, ఈసీ మోసిన్, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

డంప్ యార్డుతో కంపు

- విద్యార్థుల పాలిట శాపంగా మారిన వైనం
- రోడ్డుపైనే పశువుల కళేబరాలు... భరించలేని దుర్వాసన
- చదువులకు ఆటంకం.. అనారోగ్యం పాలవుతున్న విద్యార్థులు
- అధ్వాన రోడ్డుతో విద్యార్థులు, ఉపాధ్యాయుల అవస్థలు


పాఠశాల పక్కనే ఉన్న డంపు యార్డు
రోడ్డుపైనే పడేసిన గేదె కళేబరం

కాగజ్‌నగర్ టౌన్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కోట్లాది రూపాయల వెచ్చించి నిర్మించిన పాఠశాల/కళాశాల భవనాలకు రోడ్డు సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. పైగా రోడ్డు బురదమయంగా కావడమే కాకుండా పక్కనే ఉన్న డంపు యార్డు గ్రామస్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, సిబ్బందికి శాపంగా మారింది. ఒక్క వర్షాకాలంలోనే ఇబ్బందులున్నాయనుకుంటే పొరపాటే.. కాలమేదైనా డంపు యార్డుతో తిప్పలు తప్పడం లేదు. విద్యార్థులు, స్కూల్‌కు వచ్చే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు నిత్యం నరకయాతన పడుతున్నారు. కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడ బలగల సమీపంలోని మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు నిధులు వెచ్చించి భవనాలు నిర్మించినా, రోడ్డు వేయకుండా నిర్లక్ష్యం వదిలేశారు. దీంతో రోడ్డుపై వెళ్లాంటేనే జంకుతున్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు రహదారిపై వెళ్లాలంటేనే రోడ్డు బురదమయంగా అధ్వానంగా ఉండడంతో పాటు పక్కనే డంపు యార్డు ఉండడంతో దుర్వాసన వస్తోందని పేర్కొంటున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒక్కో పాఠశాలకు రూ. 18 కోట్ల నిధులను వెచ్చించాయి. వీటిలో మైనారిటీ బాలురు పాఠశాల/కళాశాల-1, మైనారిటీ బాలురు పాఠశాల/కళాశాల-2కు కేటాయించాయి. సుమారు 600 పైగా విద్యార్థులు చదువుకుంటున్నపటికీ రోడ్డు అధ్వానంగా ఉండడంతో అవస్థలు తప్పడం లేదు. పాఠశాలల్లో ఐదో తరగతి నుంచి 12వ తరగతి వరకు గురుకులంలో విద్యనభ్యసిస్తున్నారు. వీరితో పాటు ప్రతీ నిత్యం సుమారు రెండు పాఠశాలకు నుంచి 50 మందికి పైగా ఉపాధ్యాయులు, సిబ్బంది, పేరెంట్స్ వస్తూ పోతుంటారు. దారిలోనే కాగజ్‌నగర్ మున్సిపాలిటీ డంపు యార్డు కూడా ఉండడంతో దు ర్వాసనమయంగా మారుతోంది. వర్షాకాలంలో ఈగలు, దోమలు క్లాస్ రూమ్స్, డైనింగ్ హాల్‌లోకి వస్తూ ఉండడంతో విద్యార్థులు అనారోగ్యం పాలవుతున్నారు.

అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా..

నిత్యం డంపు యార్డుకు తెచ్చే జంతువుల మృత కబేబరాలను కూడా రోడ్డుకు అడ్డంగా పడేస్తుండడంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఉంది. ఆటోలు, ద్విచక్ర వాహనాలపై వచ్చే ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. దీంతో ఏం చేయాలో తోచని పరిస్థితి. అధికారులు, ప్రజాప్రతినిధులతో పాటు జిల్లా కలెక్టరుకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోతోందని వారు వాపోతున్నారు. రాత్రి వేళల్లో లైట్లు ఏర్పాటు చేసేందుకు కనీసం విద్యుత్ లైను సౌకర్యం లేదని దీంతో రాత్రి విధులు నిర్వహించే ఉపాధ్యాయులు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆందోళన చెందుతున్నారు. సమీపంలోనే అటవీ ప్రాంతం కూడా ఉండడంతో డంపు యార్డు వద్దకు అడవి కుక్కలు, తోడేళ్లు ఇతర జంతువులు వస్తున్నాయని భయంభ యంగా కాలం వెళ్లదీస్తున్నారు. మైనారిటీ పాఠశాలల సమీపంలోని డంపుయార్డును అక్కడి నుంచి తొలగించి, రోడ్డు సౌకర్యం కల్పించాలని విద్యార్థులు, స్థానికులు కోరుతున్నారు.

త్వరలోనే రోడ్డు నిర్మాణానికి చర్యలు

-ఏల్పుల రాజేందర్, మున్సిపల్ కమిషనర్,

బాలికల మైనారిటీ పాఠశాలల/కళాశాల రోడ్డును మున్సిపల్ ప్రత్యేక నిధులతో నిర్మిం చేందుకు ఉన్నతాధికారులకు విన్నవించాము. డంప్ యార్డు రోడ్డును పరిశీలించాం. డంపు యార్డుతో ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపడతాం. డంపు యార్డు అక్కడి నుంచి తరలించాలని కోరుతున్నారు. త్వరలోనే డంపు యార్డు నుంచి బలగల గ్రామం వరకు రోడ్డు నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

మిగిలిన మద్యం దుకాణాలకు లక్కీడ్రా


లక్కీడ్రా నిర్వహిస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో 2025-27కు సంబంధించిన మిగిలిన ఏడు మద్యం దుకాణాలకు సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవనంలోని మినీ సమావేశ మందిరంలో లక్కీడ్రా నిర్వహించారు. కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారి జ్యోతికిరణ్‌తో కలిసి లక్కీడ్రా చేశారు. జిల్లాలో 32 మద్యం దుకాణాలు ఉండగా ఇప్పటికే 25 దుకాణాలకు లక్కీడ్రా నిర్వహించారు. మిగిలిన దుకాణాలను తక్కువ దరఖాస్తులు రావడంతో తిరిగి దరఖాస్తులు తీసుకున్నారు. గత నెల 26 నుంచి నవంబరు 1 వరకు దరఖాస్తులను స్వీకరించగా మొత్తం 92 దరఖాస్తులు వచ్చాయి. వీటిలో షాపు నంబర్ 9(రెబ్బెన)కు 20 దరఖాస్తులు, షాపు నంబర్ 10(గోలేటి)కి తొమ్మిది దరఖాస్తులు, షాపు నంబర్ 14(కాగజ్‌నగర్‌లోని సర్‌సిల్క్)కు 17, షాపు నంబర్ 22 (రవీంద్రనగర్) 14 దరఖాస్తులు, షాపు నంబర్ 30(జైనూరు)కు 11, షాపు నంబర్ .31(జైనూరు) 12, షాపు నంబర్ 32 (సిర్పూర్-యూ) తొమ్మిది దరఖాస్తులు వచ్చాయి. ఈ దుకాణాలకు దరఖాస్తుదారుల సమక్షంలో లక్కీడ్రా నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ లక్కీ పద్ధతి పూర్తి పారదర్శకంగా నిర్వహించామని తెలిపారు.

దక్కించుకున్నది వీరే..

జిల్లాలో ఏడు మద్యం దుకాణాలకు నిర్వహించిన లక్కీడ్రాలో దుకాణాలు దక్కించుకొన్న విజేతలుగా నిలిచారు. ఆసిఫాబాద్ డివిజన్ పరిధిలోని షాపు నంబర్ 9కి మహేష్, షాపు నంబర్ 10కి శివమణి, షాపు నంబర్ 30కి శ్రీనాథ్, షాపు నంబర్ .31కి యశ్వంతం ావు, షాపు నంబర్ 32కు ఆత్రం నాగోరావు, కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని షాపు నంబర్14కు ఇంద్రనాథ్, షాపు నంబర్ 22కు శ్రీనివాస్‌గౌడ్ విజేతలుగా నిలిచారు. కాగా 9, 10, 14లకు వరుసగా టోకెన్ నంబర్ 1లో అదృష్టం వరించింది.

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీడీవోలు



ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఇటీవల విధుల్లో చేరిన ఎంపీడీవోలు ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఇటీవల టీజీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 పరీక్షలో ప్రతిభ కనబరిచి ఎంపీడీవోగా ఎంపికైన జ్యోత్స్న, సురేష్‌లు వాంకిడి, కెరమెరిలో బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు.

జోనల్ స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపిక


ఎంపికైన క్రీడాకారుడితో ఉపాధ్యాయులు

ఆసిఫాబాద్‌రూరల్, అక్టోబరు 3(ఆంధ్రజ్యోతి): ఆశ్రమ పాఠశాలలో చదువుతున్న మాధవి యదోరావు ఈ నెల 4 నుంచి ఆదిలాబాద్‌లో జరిగే అండర్-17 స్కూల్ గేమ్స్ జోన్ స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ రమాదేవి, డీవైఎస్‌వో అష్ఫాక్ అహ్మద్, జిల్లా క్రీడాధికారి వెంకటేష్, గిరిజన క్రీడల అధికారి షేకు, ఏసీఎంవో ఉద్ధవ్, జీసీడీవో శకుంతల, ఏటీడీవో చిరంజీవి, హెచ్‌డబ్ల్యూవో మధుకర్, గోపాల్, కిరణ్, చంద్రశేఖర్, రాకేష్, తదితరులు అభినందించారు.

ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి అండర్-17 జట్ల ఎంపిక


పోటీలకు ఎంపికైన బాలుర జట్టు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంలోని ఆదర్శ పాఠశాల, కళాశాలలో ఎస్‌జీఎఫ్ అండర్-17 బాలికల జట్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా పీడీ, పీఈటీలు మాట్లాడుతూ ఎంపికైన వారు జోనల్ స్థాయికి వెళ్లి మంచి ప్రతిభకనబర్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లేష్, శ్రీవర్ధన్, రామ్మోహన్, తిరుపతి, కృష్ణమూర్తి, రాజన్న, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


పోటీలకు ఎంపికైన బాలికల జట్టు

న్యాయం చేయాలని కల్వాడ గ్రామస్థుల నిరసన


రోడ్డుపై బైఠాయించిన కల్వాడ గ్రామస్థులు

దహెగాం, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): దహెగాం మండలం కల్వాడ తండా వాసులు సోమవారం మండల కేంద్రంలోని అంగడిబజార్ ఏరియాలో ప్రధాన రహదారిపై బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్వాడ గ్రామ గ్రామ శివారులో ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 171లో 10.20 ఎకరాల భూమిని తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న జూనియర్ అసిస్టెంట్ కళావతి ఆమె భర్త మధుకర్, తుకారాం, శ్యామ్‌ల పేరిట పట్టా చేశారని ఆరోపించారు.

సాగు చేస్తున్న వారి పేరున పట్టాలు చేయకుండా అక్రమార్కులపై పట్టాలు చేశారన్నారు. తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. పూర్తిస్థాయిలో జిల్లా అధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై విక్రమ్ సంఘటన స్థలానికి చేరుకుని ఆందోళనకారులకు నచ్చ చెప్పి విరమింపజేశారు.

కొలాంలకు ఇళ్లు మంజూరు చేయాలి

జైనూర్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జనమన్ పథకంలో భాగంగా అత్యంత వెనకబడిన కొలాం (పీవీజీటీ)లకు ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ శ్రీనివాస్‌కు కోలాం సంఘం నాయకులు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కోలాం సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఆత్రం రాజు మాట్లాడారు. జనమన్ పథకంలో వివిధ గ్రామాల్లో ఇళ్లు మంజూరు కాగా పనులు సైతం ప్రారంభమయ్యాయని ఆయన పేర్కొన్నారు. జైనూర్ మండలంలోని పవర్‌గూడ, లేండిగూడ, గౌరి తదితర గ్రామాలకు ఇంకా ఇళ్లు మంజూరు కాలేదన్నారు. ఈ విషయమై గ్రామ కార్యదర్శిని సంప్రదించగా ఆయా గ్రామాల పేర్లు అన్‌లైన్‌లో నమోదు కాలేదని చెప్పారన్నారు. గ్రామాల్లో సంబంధిత అధికారులు సర్వే నిర్వహించకపోవడంతోనే తమకు ఇళ్లు మంజూరు కాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి కొలాం గిరిజనులకు సత్వరమే ఇళ్లు మంజూరయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కొలాం సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు ఆత్రం భుజంగ్‌రావ్, మాజీ సర్పంచ్ సిడాం భీంరావ్, నాయకులు మడావి ముత్తు, సిడాం భీంరావ్, సిడాం తుకారం, ఆత్రం లక్ష్మణ్, తదితరులు ఉన్నారు.


సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

- అదనపు కలెక్టర్ డేవిడ్


అర్జీలు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్ డేవిడ్

ఆసిఫాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఆర్డీవో లోకేశ్వర్‌రావుతో కలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు.

మూడు నెలలుగా తాగునీరు రావడం లేదని నీటి సరఫరా పునరుద్ధరించాలని సిర్పూర్ (టి) మండల కేంద్రానికి చెందిన కాలనీవాసులు దరఖాస్తు అందజేశారు. కౌటల మండలం తుమ్మగూడ గ్రామానికి చెందిన చౌహాన్ ఆశ్విని తన భర్త మరణించినందున తనకు ఉపాధి కల్పించాలని, తిర్యాణి మండలం సుంగాపూర్‌కు చెందిన శంకర్ తాను సాగుచేస్తున్న భూమికి పట్టా ఇప్పించాలని అర్జీ సమర్పించారు. వాంకిడి మండల కేంద్రానికి చెందిన శ్యాంరావు మండలంలోని సమస్యలు పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. రెబ్బెన మండలం గోలేటికి చెందిన రేణుక తనకు ఇందిరమ్మ ఇల్లు ఇప్పించాలని, రెబ్బెన మండలం రాళ్లపేట గ్రామానికి చెందిన అమృతబాయి తనకు వ్యవసాయ రుణం పునరుద్ధరించలని అర్జీ సమర్పించారు. కాగజ్‌నగర్ మండలం గన్నారంనకు చెందిన పోచం తాను సాగు చేస్తున్న భూమికి పట్టా ఇప్పించాలని కోరారు.

ప్రధాన మంత్రి జన్‌మన్ పథకం కింద జిల్లాలోని పీవీఈజీలకు ఇళ్లు మజూరు చేయాలని జిల్లా పీవీటీజీ సంఘం ప్రతినిధులు అర్జీ సమర్పించారు. వాంకిడి మండలం పిప్పర్‌గొంది గ్రామానికి చెందిన గులాబ్ తాను మాజీ నక్సలైట్ అని లొంగిపోయానని తనకు ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

మహిళలు, చిన్న పిల్లల రక్షణకు ప్రాధాన్యం

- ఎస్పీ కాంతిలాల్ పాటిల్

ఆసిఫాబాద్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): జిల్లాలో మహిళలు, చిన్న పిల్లల రక్షణకు ప్రాధాన్యం ఇస్తోందని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అన్నారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో మహిళలు, యువతులు ఎవరైనా హింసకు గురైతే నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు. మహిళలు, చిన్న పిల్లల రక్షణ కోసం షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీం, భరోసా సెంటర్లు పనిచేస్తున్నాయని తెలిపారు. విద్యార్థులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయ పడొద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా రెండు షీ టీంలు పనిచేస్తున్నాయని ఆసిఫాబాద్(8712670564), కాగజ్‌నగర(8712670565) లేదా డయల్ 100కు సమాచారం అందించాలని సూచించారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలి


అర్జీదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

ఆసిఫాబాద్, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): ప్రజావాణిలో అందిన దరఖాస్తులలో బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చూడాలని పోలీసు అధికారులను ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజల నుంచి సమస్యలు విని వాటి పరిష్కారానికి అధికారులకు సూచనలు చేశారు. ఆ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా సమస్యల పరిష్కారానికి డీఎస్పీ, ఏఎస్పీ, సీఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని, పరిష్కారానికి సూచనలు చేశారు.

వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలి

- సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా


చెక్ పోస్టు వద్ద సిబ్బందితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా

సిర్పూర్(టి), నవంబరు 3(ఆంధ్రజ్యోతి): ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని వెంకట్రావుపేట సరిహద్దున గల అంతరాష్ట్ర చెక్ పోస్టును ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రేషన్ బియ్యం అక్రమ రవాణాను అడ్డుకోవాలన్నారు. డ్యూటీలో నిర్లక్ష్యం వహిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట తహసీల్దార్ రహీముద్దీన్ తదితరులు ఉన్నారు.

బిల్లులు చెల్లించకుంటే పనులు నిలిపివేస్తాం


సమావేశంలో మాట్లాడుతున్న బిల్డర్లు

ఆసిఫాబాద్ రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కాంట్రాక్టులు చేసిన పనులకు బిల్లులు చెల్లించకుంటే డిసెంబరు నుంచి పనులు నిలిపి వేస్తామని బిల్డర్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా చైర్మన్ రామారావు హెచ్చరించారు. సోమవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేకు పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు గడుస్తున్నా కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఇప్పటికే బిల్లుల విషయమై మంత్రులు, ముఖ్యమంత్రిని పలు మార్లు కలిసి విన్నవించామన్నారు. ఇస్తామని చెప్పి కాలయాపన చేస్తున్నారని ఈ నెల 30లోగా తమ బిల్లులు చెల్లించకుంటే డిసెంబరు నుంచి పనులు నిలిపి వేస్తామని తెలిపారు.

కేశవనాథ ఆలయంలో పూజలు


పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ఆసిఫాబాద్‌రూరల్, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): కార్తీకమాసాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణవాడలోని కేశవనాథ ఆలయంలో భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయాన్నే పెద్దవాగులో స్నానం ఆచరించి ఆలయంలో పూజలు నిర్వహించారు. ఆలయంలో అర్చకుడు నరేష్ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పట్టణంలో స్వామి వారి శోభాయాత్ర చేపట్టారు. భక్తులకు తీర్థప్రసాదాలు వితరణ చేశారు.

ఉత్తమ పీఎం శ్రీకి సావర్‌ఖేడ పాఠశాల ఎంపిక


అవార్డు అందుకుంటున్న ప్రధానోపాధ్యాయుడు రంగయ్య

కెరమెరి, నవంబరు 3(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్రం మల్టీ జోన్ వన్‌లో ఉత్తమ పీఎం శ్రీ ప్రాథమిక పాఠశాలగా కెరమెరి మండలం సావర్‌ఖేడ ప్రాథమిక పాఠశాల ఎంపికైంది. ఈ సందర్భంగా సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన కార్యక్రమంలో స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధా, జాయింట్ డైరెక్టర రాజీవ్ చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు రంగయ్య, జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు.

కరాటేతో విద్యార్థుల్లో మానసిక దృఢత్వం

రెబ్బెన, నవంబరు 3 (ఆంధ్రజ్యోతి): కరాటేతో విద్యార్థుల్లో మానసికంగా దృఢంగా ఉంటారని కరాటే మాస్టర్ నర్సయ్య అన్నారు. సోమవారం రెబ్బెన మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉచిత కరాటే శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటే వల్ల పిల్లల్లో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెరుగుతుందన్నారు. భవిష్యత్‌లో కరాటే వల్ల పిల్లలు జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని మంచి పేరు తేవాలని సూచించారు.